# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



చెట్లకు కొట్టిన మేకులను తొలగిస్తున్న స్వయం సేవకులు

బెంగళూరు (శ్రీదలు). న్యూస్‌టుడే : మన స్వార్థం కోసం ప్రకృతికి హాని కలిగించ కూడదంటూ ఆక్స్‌ఫర్డ్ విజ్ఞాన కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం కార్యక్రమాధికారి ఎస్. మణి స్వామి తెలిపారు. గణతంత్ర వేడుకల నేపథ్యంలో బెంగళూరు నగర యువ మోర్చా విభాగం సహకారంతో హెచ్ఎస్ఆర్ లేఔట్ నుంచి బీటీఎం కూడలి వరకు రోడ్డు పక్కనున్న చెట్లకు కొట్టిన మేకులు తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లకు బ్యానర్లు, హోర్డింగులు తగిలించేందుకు మేకులు కొట్టడం సరికాదన్నారు. ప్రతి ఒక్కరూ చెట్లు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. ఆర్. కావ్యశ్రీ, ఐక్యసంఘ 173వ వార్డు పాలికె సభ్యురాలు సరస్వతమ్మ, బెంగళూరు నగర యువ మోర్చా విభాగానికి చెందిన సుధాకర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.